కేటీఆర్‌ను కలిసిన మల్లారెడ్డి



మేడ్చల్: నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిశారు. కేటీఆర్‌ నివాసానికి వెళ్లి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీల నాయకులు, కౌన్సిలర్లు, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఇంటికి వెళ్లి న్యూ ఇయర్‌ విషెస్‌ తెలిపారు. కాంగ్రెస్‌ పార్టీ నాయకులు పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్‌, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి నివాసాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు



జవహర్‌నగర్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మేయర్‌ కావ్య ఆధ్వర్యంలో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, మునగాల సతీష్‌ కుమార్‌, సంగీతరాజశేఖర్‌, నాయకులు భార్గవ్‌ రామ్‌, బీఆర్‌ఎస్‌ అధ్యక్షులు కొండల్‌ ముదిరాజ్‌, నాయకులు సిద్దులు యాదవ్‌, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నియామకం

జవహర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం చైర్మన్‌గా చెరుకు రమేష్‌ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులుగా కొనసాగుతున్న రమేష్‌ను రాష్ట్ర చైర్మన్‌గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అన్నదానం



ఘట్‌కేసర్: పట్టణంలోని బాలాజీనగర్‌ గీతా మందిర్‌లో స్థానికుడు ప్రభాకర్‌ముదిరాజ్‌ బుధవారం అన్నదానం చేశారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య, కౌన్సిలర్‌ శశికళ, కాంగ్రెస్‌ మున్సిపల్‌ ప్రధాన కార్యదర్శి హాజరై అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శశిధరన్‌, సురేష్‌, ఆలయ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, యాదగిరి, మల్లారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

మేడ్చల్: అంబేడ్కర్‌పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మేడ్చల్‌లో సీపీఎం నాయకులు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్టణంలోని జాతీయ రహదారిపై అమిత్‌షా బొమ్మను ఊరేగించి నిరసన ప్రదర్శన నిర్వహించి ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అమిత్‌షా పార్లమెంట్‌ సభ్యత్వం రద్దు చేసిన ఆయన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి నరేష్‌, నాయకులు కొమురయ్య, ప్రశాంత్‌, నర్సింగ్‌రావు, బాలకిరణ్‌ పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ స్ఫూర్తితో ముందుకెళ్తాం

మల్లాపూర్: ఈ ఏడాది డాక్టర్‌ అంబేడ్కర్‌ స్ఫూర్తితో ముందుకెళ్తామని తెలంగాణ అంబేడ్కర్‌ యువజన సంఘం ఉపాధ్యక్షుడు పీజీ. సుదర్శన్‌ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేడ్కర్‌ సంఘంలో కేక్‌కట్‌ చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్‌ప్రసాద్‌, మల్లాపూర్‌ అంబేడ్కర్‌ సంఘం ప్రధాన కార్యదర్శి రఘువరన్‌, సంఘం ప్రతినిధులు నరసింహ, జితేందర్‌, బాలచందర్‌, బాబురావు, మహేష్‌, నరేష్‌, నర్సింగ్‌రావు, ప్రసాద్‌, సందీప్‌, సాయి, కీర్తన, రామకృష్ణ పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించండి

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్‌ పరిధిలోని వెంకటసాయినగర్‌, వెంకటేశ్వరకాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో 100 కేవీ కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్‌, విద్యుత్‌ స్తంభాలు, సీసీరోడ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీనియర్‌ నాయకులు అనిల్‌కిషోర్‌గౌడ్‌, కాలనీ అధ్యక్షుడు సురేష్‌కుమార్‌, శివయ్య, నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.

పక్కదారి పడుతున్న సబ్సిడీ గ్యాస్‌ సిలిండర్లు

- ఏజెన్సీల తప్పిదమా..! అధికారుల పర్యవేక్షణ లోపమా..?
- కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇస్తున్న రూ. 500 సబ్సిడీతో మరింత పెరిగిన బ్లాక్‌ దందా
- స్టార్‌ హోటల్‌ నుంచి పానీపూరి బండి వరకు ఇదే తంతు



గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్‌ టీ షాపు వద్ద ఇలా



పానీపూరి బండి వద్ద సబ్సిడీ సిలిండర్‌



మూడుచింతలపల్లిలోని టిఫిన్‌ సెంటర్‌ వద్ద డొమెస్టిక్‌ సిలిండర్‌ను వినియోగిస్తున్న దృశ్యం

శామీర్‌పేట్: పేదలు సైతం గ్యాస్‌ పొయ్యిలను వినియోగించాలనే సదుద్దేశ్యంతో సబ్సిడీపై ప్రభుత్వం గ్యాస్‌ సిలిండర్లను రూ. 500 లకే అందించాలనే పథకం ప్రవేశం పెట్టింది. కానీ గ్యాస్‌ సిలిండర్ల ఏజెన్సీలు, కొందరు సబ్సిడీ లబ్ధిదారులు అక్రమార్కులతో చేతులు కలపడంతో గ్యాస్‌ సిలిండర్ల అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. గృహ అవసరాలకు వినియోగించాల్సిన సబ్సిడీ సిలిండర్లు ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని ఫాస్ట్‌ ఫుడ్‌ సెంటర్‌, టీ పాయింట్‌, హోటళ్ల వద్ద విచ్చల విడిగా దర్శనమిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి.

మూడు పువ్వులు ఆరు కాయలుగా..

ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని సబ్సిడీ సిలిండర్ల అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతోంది. ఏజెన్సీ సంస్థలు ఈ దందా నిర్వహిస్తూ లక్షల రూపాయలు పోగు చేసుకుంటున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక్క శామీర్‌పేటలోనే కాకుండా మూడుచింతలపల్లి మండలంతో పాటు తూంకుంట మున్సిపాలిటీలోని హోటళ్లు, ఫాస్ట్‌ ఫుడ్‌ సెంటర్లకు సిలిండర్లను తరలిస్తున్నారు. ఈ సబ్సిడీ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ముఖం చాటేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డొమెస్టిక్‌ సిలిండర్లను కమర్షియల్‌ అవసరాలకు మళ్లిస్తూ..

ప్రతీ వినియోగదారుడికి ఏడాదికి సుమారు 10 సిలిండర్లను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోంది. కాగా ఏజెన్సీలు కొందరు లబ్ధిదారులకు డబ్బు ఆశ చూపి ఈ సబ్సిడీ సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ హోటళ్లు, ఫాస్ట్‌ ఫుడ్‌సెంటర్‌, టిఫిన్‌ సెంటర్‌లకు తరలిస్తున్నారు. తద్వారా అక్రమార్కులు లక్షలు దండుకోవడమే కాక ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ నిధులను సైతం పక్కదారి పట్టిస్తున్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు సమయానికి గ్యాస్‌ సిలిండర్‌ అందక సామాన్యుడు ఇబ్బందులు పడుతుంటే మరో పక్క అదే సిలిండర్‌ పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అడ్డగోలుగా రీఫిల్లింగ్‌..

ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని తూంకుంట, తుర్కపల్లి, అలియాబాద్‌, మజీద్‌పూర్‌ తదితర గ్రామాల్లో డొమెస్టిక్‌ సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లలోకి గ్యాస్‌ను రీఫిల్లింగ్‌ చేస్తూ దుకాణదారులు అక్రమాలకు పాల్పడుతూ జేబులు నింపుకుంటున్నారు. స్థానికేతరులు నివాసం ఉండే ప్రాంతాల్లో ఈ రీఫిల్లింగ్‌ దందా జోరుగా కొనసాగుతోంది. ఈ రీఫిల్లింగ్‌ స్థావరాలపై టాస్క్‌ఫోర్స్‌, పౌరసరఫరా శాఖలు దాడులు నిర్వహించి, అక్రమాలను అరికట్టాల్సి ఉన్నా ఇప్పటి వరకు దాడులు నిర్వహించిన దాఖలాలు మాత్రం కనబడటం లేదు. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి సబ్సిడీ సిలిండర్ల అక్రమ తరలింపుపై నిఘా పెంచి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



చెట్టు నిండా పూతే

కీసరదాయరలోని ఓ రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద మామిడి చెట్టు విరగబూసింది. చెట్టునిండా కొమ్మ కొమ్మకు మామిడి పూత పూయడంతో మామిడి ఆకులు సైతం కనిపించకుండా చెట్టునిండా మామిడిపూత కనిపిస్తోంది. అటుగా వెళ్తున్న రైతులకు, ప్రజలకు విరగబూసిన మామిడిపూత కనువిందు చేస్తోంది. -కీసర

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత

బోడుప్పల్: బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌ యాదవ్‌ జిల్లాపరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షూస్‌ పంపిణీ చేశారు. బుధవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా 800 మంది విద్యార్థులకు సొంత నిధులతో షూస్‌ అందజేసినట్లు చెప్పారు. అనంతరం జరిగిన వేడుకల్లో మేయర్‌కు టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్‌, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, బోడుప్పల్‌ డిప్యూటీ మేయర్‌ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్‌, పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు శుభాకాంక్షలు చెప్పారు.

ప్రత్యేక ప్రార్థనలు

అల్వాల్: వెంకటాపురంలోని ప్రేయర్‌ పవర్‌ చర్చి నుంచి నాగిరెడ్డిగూడెంలోని చర్చిలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ రైతు సేవా సంఘం అధ్యక్షులు తోట దశమంత్‌రెడ్డి ఉచిత రవాణా బస్సు సౌకర్యం కల్పించారు. చర్చి సిస్టర్‌ శశి, సిస్టర్‌ ప్రేమ, సిస్టర్‌ స్టెల్లా, ఇందిరా, పద్మ, విమల, లక్ష్మీబాయి, మాధురి, సంతు, రమేష్‌, సురేష్‌, అనూక్‌ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు

బోడుప్పల్: కాంగ్రెస్‌ పార్టీ నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తోందని బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. బోడుప్పల్‌లో సెట్విన్‌ సెంటర్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్‌యాదవ్‌తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సెంటర్‌లో అల్లికలు, కుట్టుమిషన్‌ శిక్షణ, బ్యూటిఫికేషన్‌ కోర్సు, కంప్యూటర్‌ శిక్షణ, ఎలక్ట్రానిక్‌ శిక్షణ లాంటి కోర్సులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగ యువతీ యువకులతో పాటు గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బోడుప్పల్‌ కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

గణపతికి పూజలు

అల్వాల్: కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్‌ మోత్కూరు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

ఘనంగా సామూహిక మహా పడిపూజ



కీసర: నాగారం మున్సిపల్‌ రాంపల్లిలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో కొత్త ఏడాదిని పురస్కరించుకొని రామాలయం అయ్యప్ప సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో 37వ వార్షికోత్సవ అయ్యప్ప సామూహిక మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప దీక్షదారులు పాల్గొన్నారు. కౌన్సిలర్లు చింతల సరితారమేష్‌, కళావతి, లక్ష్మీవేణుగోపాల్‌, నాగేష్‌గౌడ్‌, కోఆప్షన్‌సభ్యుడు అశోక్‌గౌడ్‌, మహంకాళి ఆలయ చైర్మన్లు రామకృష్ణారెడ్డి, నర్సింహాగౌడ్‌, అయ్యప్ప గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

స్వామి సేవలో ఎమ్మెల్యే, ఎంపీ

కీసర: కొత్త ఏడాదిని పురస్కరించుకొని మేడ్చల్‌ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దంపతులకు బుధవారం కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి ఆశీస్సులను అర్చకులు అందజేశారు. ఈ మేరకు నగరంలోని ఎమ్మెల్యే నివాసానికి తరలివెళ్లిన ఆలయ అర్చకులు కీసరగుట్ట స్వామివారి ఆశీస్సులతోపాటు, మహాప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్‌ నివాసంలో ఎంపీ దంపతులకు కూడా కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరుడి ఆశీస్సులతోపాటు, మహాప్రసాదాన్ని అందజేశారు. ఆలయ చైర్మన్‌ తటాకం నాగలింగం, ఈఓ సుధాకర్‌రెడ్డి, ఫౌండర్‌ ఫ్యామిలీ సభ్యులు తటాకం రమేష్‌, అర్చకులు, వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు.. ఆశీర్వచనాలు అందజేస్తున్న అర్చకులు తదితరులు



ఎంపీ ఈటల రాజేందర్‌ దంపతులకు.. స్వామివారి ఆశీస్సులు అందజేస్తున్న అర్చకులు

కుమ్మరి సంఘం కేలండర్‌ ఆవిష్కరణ



కేలండర్‌ ఆవిష్కరిస్తున్న చైర్మన్‌ కొండల్‌రెడ్డి

పోచారం: అన్నోజిగూడలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద కుమ్మరి సంఘం రూపొందించిన 2025వ సంవత్సరం కేలండర్‌ను చైర్మన్‌ బోయపల్లి కొండల్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్‌ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం కుల, యువజన సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ రెడ్యానాయక్‌, కౌన్సిలర్‌ సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆలయ చైర్మన్‌ కేఎం రెడ్డి, వైస్‌ చైర్మన్‌ వెంకటస్వామి, కుమ్మరి సంఘ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు బిక్కునాథ్‌నాయక్‌, శంకర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, మహేష్‌, రాములు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో లక్ష దీపార్చన





మేడ్చల్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆలయ అర్చక గురుస్వామి క్రిష్ణమూర్తి పంతులు ప్రత్యేక పూజలు చేసి లక్షదీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం మహాపడిపూజ నిర్వహించి, సాయంత్రం ఆలయ ప్రాంగణంలో లక్ష దీపాలను వెలిగించారు. ఓం, స్వస్తిక్‌, శివలింగం తదితర రూపాలలో దీపాలను అలంకరించి లక్ష దీపార్చన చేశారు.

ఘనంగా న్యూ ఇయర్‌ వేడుకలు



పూడూర్‌లో.. అయ్యప్ప ఆలయంలో



ఘట్‌కేసర్‌లో.. స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



న్యూ ఇయర్‌ విషెస్‌తో ఇళ్ల ముందు ముగ్గులు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన యువకులు, ప్రజలు ఆనందంతో చిందులు వేశారు. మహిళలు ఇళ్ల ముందు ప్రత్యేక ముగ్గులు, హ్యాపీ న్యూ ఇయర్‌ అంటూ రంగురంగుల ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. కొత్త సంవత్సరం మొదటి రోజైన బుధవారం ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని రావల్‌కోల్‌ గ్రామ పరిధిలోని జయదర్శిని, ఘనాపూర్‌ గ్రామ పరిధిలోని క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పూడూర్‌లోని అయ్యప్ప ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.

శామీర్‌పేట్‌లో..

నూతన సంవత్సరం సందర్భంగా ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శామీర్‌పేటలోని కట్టమైసమ్మ, రత్నాలయం ఆలయాలకు నగర శివార్లలోని భక్తులతో పాటు స్థానిక ప్రజలు ఆలయాలకు రావడంతో ఆలయాలు రద్దీగా మారాయి.

ఘట్‌కేసర్: నూతన ఆంగ్ల సంవత్సరం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి దాటగానే యువత పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఉదయం ఇళ్ల ముందర రంగురంగుల ముగ్గులు వేశారు. నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్నేహితులు, బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



న్యూ ఇయర్‌ విషెస్‌ ముగ్గుతో చిన్నారి



గుండ్లపోచంపల్లి రామాలయంలో..



శామీర్‌పేట్‌లో.. రత్నాలయంలో భక్తుల తాకిడి

శ్రీ లక్ష్మీనృసింహస్వామివారు



ఆలయంలో కొలువైన శ్రీస్వామివారు



కీసరగుట్టకు భక్తుల తాకిడి

కీసర: కొత్త ఏడాది మొదటి రోజైన బుధవారం ప్రఖ్యాత శైవ క్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. గర్భాలయంలో కొలువైన శ్రీ స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అభిషేకపూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్వామివారికి అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, క్షీరాభిషేకం పూజలను కన్నుల పండువగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్‌ తటాకం నాగలింగం, ఈఓ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చీర్యాల దేవాలయంలో: కొత్త ఏడాదిని పురస్కరించుకొని భక్తుల కొంగుబంగారంగా పేరొందిన శ్రీ చీర్యాల లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనృసింహస్వామికి నిర్వహించిన లక్షపుష్పార్చన పూజలో ఆలయ చైర్మన్‌ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్‌ పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేపట్టారు. కీసర పోలీస్‌ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.



కీసరగుట్టలో.. భక్తుల రద్దీ



చీర్యాలలో.. భక్తజనం



స్వామివారికి లక్షపుష్పార్చన పూజలో ఆలయ చైర్మన్‌ లక్ష్మీనారాయణ తదితరులు